జెఎన్‌టియులో బీటెక్ ఫలితాల విడుదల

విశాలాంధ్ర- పులివెందుల టౌన్: స్థానిక జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం అక్టోబర్‌లో నిర్వహించిన బీటెక్ ప్రథమ సంవత్సరం ప్రథమ సెమిస్టర్ సప్లిమెంటరీ (ఆర్20) పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీఎస్.ఎస్. రాజు తెలి పారు. ఈ ఫలితాలను కొద్ది సమయం లోనే విడుదల చేసినందుకు పరీక్ష కేంద్ర విభాగాధిపతులైన ప్రొఫెసర్ కె. త్యాగరాజన్, డాక్టర్ ఎస్.రాధా క్రిష్ణలను ప్రిన్సిపల్ మరియు వైస్ ప్రిన్సిపాల్ రమణారెడ్డిలు అభినందిం చారు. వారు మాట్లాడుతూ పరీక్ష ఫలితాలను కళాశాలల వెబ్ సైట్‌లో పొందుపరిచామని, విద్యార్థులు వెబ్ సైట్ లో పరీక్ష ఫలితాలను తెలుసు కోవచ్చున్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను పరీక్ష కేంద్ర విభాగాల అధిపతు లు, వివిధ డిపార్ట్మెంట్‌ల విభాగాధిపతులకు అభినందనలు తెలిపారు.

స్వచ్ఛ పులివెందులపై అవగాహన కల్పించాలి: కమిషనరు

విశాలాంధ్ర- పులివెందుల టౌన్: స్వచ్ఛ పులివెందులపై అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ అధ్యక్షతన మంగళవారం పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తడిచెత్త, పొడిచెత్త, హానికర వ్యర్థాలను వేరు చేసి అందించే ప్రక్రియపై విద్యార్థులకు విరామ సమయంలో అవగాహన కల్పించాలన్నారు. దీని వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. స్వచ్ఛ పులివెందులపై విద్యార్థులల్లో మరింత అవగాహన కల్పిం చేందుకు పోటీ పరీక్షలు నిర్వహించాలన్నారు. తడిచెత్త పొడిచెత్త అందిం చే విషయమై విద్యార్థులు కూడా వారి తల్లిదం డ్రులకు అవగాహన కల్పిస్తారని, తద్వారా అనుకున్నది సాధించవచ్చని పేర్కొన్నారు. పోటీపరీక్షల్లో విజేతలకు బహుమతులు అంజేస్తామని వెల్లడించారు.

సచివాలయం అకస్మిక తనిఖీ

విశాలాంధ్ర- యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని న్యూకాలనీ-2 సచివాలయాన్ని మంగళవారం మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగుల హాజరు, బయోమెట్రిక్ రికార్డులను పరిశీలించారు. అనంతరం అక్కడి సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమయపాలన తప్పక పాటిం చాలని సమస్యలపై వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా త్వరితగతిన వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ గంగిరెడ్డి కూడా పాల్గొన్నారు.

ఘనంగా మధురెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కాంగ్రెస్ పార్టీ యువనేత కడప నగర ఉపాధ్యక్షుడు వి.మధురెడ్డి జన్మదినం సందర్భంగా కడప నగరంలో ఆయన ఆత్మీయులు, మిత్రులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు వై.విష్ణు ప్రీతంరెడ్డి తన కార్యాలయంలో కేక్ కట్ చేయించారు. అనంతరం ఓ ప్రైవేట్ జిమ్‌లో ఆత్మీయులతో కలిసి కేక్ కట్ చేశారు. అలానే నగరంలోని పలు డాక్టర్లు, వ్యాపారవేత్తలు కేక్ కట్ చేసి తినిపించారు. ఈ సందర్భంగా మధురెడ్డి మాట్లాడుతూ మొదట నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, కుటుంబానికి, ఎల్లప్పుడూ తోడునీడగా ఉంటున్న మిత్రులకు, ఆత్మీయులకు, సోదరులకు రుణపడి ఉంటానన్నారు. ఫేస్బుక్, వాట్సాప్, మెసేజ్, ఫోన్ కాల్స్ రూపంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అన్నారు. దేవుని దయ ప్రజలందరి ఆశీస్సులతో రాబోయే రోజుల్లో ప్రజలకు మరిన్ని సేవలు చేస్తానని తెలిపారు.

అనుమతి లేని గుట్కా స్వాధీనం

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని బయన్నపల్లె గ్రామ సమీపంలో అనుమతి లేని గుట్కా ప్యాకెట్లు తరలిస్తున్నట్లు ఐచర్ వాహనాన్ని అడ్డుకొని అందులో ఉన్న 136 గుట్కా ప్యాకెట్లు బస్తాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఈబీ సీఐ సురేష్ రెడ్డి ఎస్ఐ శశిధర్ తెలిపారు. స్థానిక కమలాపురం పోలీస్ స్టేషన్ల లో వారు మాట్లాడుతూ నిషేధిత గుట్కా ప్యాకెట్లను కర్ణాటక రాష్ట్రం చిక్కబల్లాపురం నుంచి కమలాపురానికి తరలిస్తున్నట్లు మాకు ముందస్తు సమాచారం రావడంతో మంగళవారం తెల్లవారుజామున మండల పరిధిలో సంబం ధిత ఎస్సై చిన్న పెద్దయ్య వారి సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహిం చామన్నారు. వాహనాన్ని అడ్డుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించామ న్నారు. అందులో ఉన్న గుట్కా ప్యాకెట్లు వ్యాపారికి కె.అప్పాయ్యపల్లె చెందిన రుద్ర గణేష్ రెడ్డిని అరెస్టు చేసి ఆమెరకు కేసు నమోదు చేసామన్నారు. గుట్కా ప్యాకెట్ల విలువ రూ.633990 ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రమణ హెడ్ కానిస్టేబుల్ విజయేంద్రరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయస్థాయి కరాటి పోటీలకు గురుకుల విద్యార్థులు

విశాలాంధ్ర - కమలాపురం : ఈనెల మూడవ తేదీన కేరళలో జరిగే జాతీయస్థాయి కరాటి పోటీలకు కమలాపురంలోని అంబేద్కర్ (బాల యోగి) గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ జి తులసమ్మ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత నెల 29వ తేదీన రేణిగుంట పట్టణంలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో మా గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు బి దీక్షిత.జె. చంద్రన్న . విద్యార్థినిలు ప్రతిభ కనబరిచారు. పోటీలలో ప్రథమ స్థానం నుంచి స్వర్ణ పథకాన్ని సాధించారన్నారు అయితే ఈనెల మూడవ తేదీన కేరళలో జరిగే జాతీయస్థాయి కరాటి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు కరాటి విజయకులతోపాటు చంద్రకళ ఝాన్సీలను అభినందించారు.

అమరజీవి ప్రాణత్యాగ ఫలితమే ఆంధ్రరాష్ట్ర అవతరణ: కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : తెలుగు ప్రజలు తలెత్తుకుని గర్వంగా జీవిస్తున్నారంటే.. అది అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు ప్రాణత్యాగ ఫలితమే అని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు జిల్లా ఎస్పీ అన్బు రాజన్, జేసి సాయికాంత్ వర్మ, డిఆర్వో గంగాధర్ గౌడ్, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఈ రోజు నిజమైన పండుగ రోజు అన్నారు. అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు త్యాగ ఫలితమే ఈ రోజు మన తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలిపిందని పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధనకై ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన గొప్ప వ్యక్తి అన్నారు. ప్రస్తుతం ఒక్క ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావ దినోత్సవమే కాకుండా తెలుగు రాష్ట్రాలు మొత్తం అమరజీవి త్యాగ నిరతికి ఋణపడి వున్నాయన్నారు. జేసి సాయికాంత్ వర్మ మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని పెంచుతూ వారి అభివృద్ధికి బాటలు వేస్తూ.. నవంబర్ 1వ తేదీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించడం హర్షణీయం అన్నారు. ముందుగా వారు జ్యోతి ప్రజ్వలన చేయగా అనంతరం పొట్టిశ్రీరాములు చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రకాశ్‌నగర్‌లో గడపగడపకు ప్రభుత్వం- సమస్యలపై ఆరా తీసిన ఎమ్మెల్యే సుధీర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని జమ్మలమడుగు ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పురపాలిక పరిధిలోని 1వ వార్డు ప్రకాశ్‌నగర్‌లో మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, వార్డు కౌన్సిలర్ మోపూరి ప్రశాంత్‌తోకలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకొని యోగక్షేమాలు తెలుసుకుంటూ సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు దక్కాలన్న ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తోందని గుర్తుచేశారు. సచివాలయ ఉద్యోగులు,వాలంటీర్ల పనితీరుపై ఆయన నేరుగా ప్రజలకు ప్రశ్నలు సంధించి జవాబులు ఆలకించారు. ప్రజల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధతో వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి 2024 ఎన్నికల్లో కూడా భాసటగా నిలవాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. నాయకులకు అడుగడుగునా బాణాసంచా పేలుళ్ళు, పూలమాలలతో ఘనస్వాగతం లభించింది. వార్డులోని శ్రేణులు తేనేటి విందు ఇచ్చేందుకు ఉత్సాహం చూపారు. పలువురు కార్యకర్తలు దుశ్శాలువలతో ఎమ్మెల్యే, చైర్మన్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆర్ఎస్ షాహీద్, దాసరి వెంకటశివారెడ్డి, నిడిజువ్వి రాజారెడ్డి, దండే రవిప్రకాశ్, జక్కు చెన్నకృష్ణారెడ్డి, ఆలీ, ఇస్మాయిల్, ఆర్.ప్రతాప్‌రెడ్డి, కోకోకోలా గౌస్, ఎర్రంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, పెద్దనపాడు మార్తల సాంబశివారెడ్డి, గడికోట రషీద్, దాసరి నారాయణరెడ్డి, మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్, ఆర్ఓ గంగిరెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సాంబశివారెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు త్వరితగతిన పూర్తి చేయండి

జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మండలంలో జరుగుతున్న నాడు-నేడు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కడప జిల్లా జాయింట్ కలెక్టర్ సాయికాంత్‌వర్మ అన్నా రు. మంగళవారం మం డల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో జరుగుతున్న నాడు-నేడు పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యశాలలో పనులు త్వరగా పూర్తి చేసి అపరిశుభ్రత లేకుండా పనులు వేగవంతం చేయాలన్నారు. ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వచ్చిన రోగులకు వైద్యం అందిం చాలని పల్లెల్లో ఉన్న సబ్‌సెంటర్లలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా స్థానిక డాక్టర్‌కు సూచించారు. వారు ఎక్కడికి పోయేది రిజిస్టర్‌లో తెలపాల ని లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. అంతకుముందు స్థానిక పీహెచ్‌సీలో డాక్టర్ శ్వేత ఆధ్వర్యంలో ఆశాడే జరిగింది. ఈ కార్యక్ర మానికి మండలంలోని ఆశకార్యకర్తలు పాల్గొన్నారు. వారికి తగు సూచన లు, సలహాలు డాక్టర్ శ్వేత అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ నాగరాజు, స్థానిక పీహెచ్‌సీ డా.శ్వేత, సచివాలయం ఇంజనీర్ సాయి, అధికారులు పాల్గొన్నారు.

సహజ విపత్తుల పరిశోధన కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర శాఖ ఆధ్వర్యంలో "ఇంకుబేషన్ సెంటర్ ఫర్ మెటీరియల్ సైన్స్ అండ్ మిటిగేషన్ ఆఫ్ న్యాచురల్ డిజాస్టర్ " కేంద్రాన్ని ఉపకులపతి ఆచార్య మున గల కళావతి, కుల సచివులు ఆచార్య డి విజయ రాఘవ ప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. భౌతిక శాస్త్ర శాఖ ఆచార్యులు, విశ్వవిద్యాలయ ప్రధాన ఆచార్యులు కే కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటైంది. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ 300 కిలోమీటర్ల రేడియేషన్తో ఉరుములు మెరుపులను కనుగొనవచ్చున్నారు. రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ మరియు వైవియు జరిగిన ఎంఓయూ మేరకు రూ.య80 లక్షల విలువచేసే పరిశోధన పరికరాలను విద్యాలయానికి ఇవ్వనున్నారని తెలిపారు. పర్యావరణ స్థితిగతులు దేశవ్యాప్తంగా ఎలా ఉన్నది తెలుసుకోవచ్చని ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఆచార్య కే కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలోశ ఆర్కిటెక్చర్ విశ్వవిద్యాలయ కుల సచివులు ఆచార్య సురేంద్ర నాథ్ రెడ్డి, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ఆచార్యవై నజీర్ అహ్మద్, పాలకమండలి సభ్యులు డా.వై.పి సుబ్బయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా.ఎన్ ఈశ్వర్ రెడ్డి, భౌతిక శాస్త్ర సహ ఆచార్యులు డాక్టర్ రాఘవేంద్ర, డా.లక్ష్మీ ప్రసాద్, డా.కృష్ణా రావు పాల్గొన్నారు.

4నుండి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి..

చతుర్ధశోత్తర చతుశ్శత 414 జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: కాలజ్ఞానకర్త శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయం నందు ఈనెల 4వ తేది నుండి 6వ తేది వరకు జరిగే బ్రహ్మంగారి చతుర్ధశోత్తర చతుశ్శత 414 జయంతి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జిల్లా దేవదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ మరియు దేవస్థానం ఫిట్‌పర్సన్ శంకర్ బాలాజి, మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారిలు పేర్కొన్నారు. 4వ తేది శుక్రవారం ఉదయం 5గంటలకు స్వామి వారి సుప్రభాత స్తోత్ర పారాయణము వేదస్వస్తి, ఉపనిషత్ పారాయణం, 7గంటలకు మంగళవాయి ద్య పూర్వకంగా తీర్థానయనం మంగళతోరణాద్యలంకరణం, 9:15 నిమిషాలకు అనుజ్ఞ, గణపతిపూజ, పుణ్యవాహచణం, మహాసంకల్పం, పంచగవ్యప్రాశనం, ఆచార్యాది ఋత్విగ్వరణం, దీక్షాధారణ రక్షాబంధనము, సాయంత్రం 5గంటలకు వేదస్వస్తి పంచసూక్త పారాయణం, 6గంటలకు మృత్సంగ్రహణం, అంకురార్పణ, అవాహనాది సమస్త దేవతా హోమములు, మండప పూజలు శ్రీస్వామివారి చూర్ణికా హోమం, మూలమంత్రహోమాదులు, రాత్రి 9గంటలకు హరికథాకాలక్షేపము, రాత్రి 10గంటలకు దీక్షాబంధనాలంకారోత్సవం, 5వ తేది శనివారం ఉదయం 5గంటలకు సుప్రభాత వేదస్వస్తి పారాయణం, 8గంటలకు అవాహిత నిత్యపూజలు, సర్వదేవతా హోమములు, 9గంటలకు చతుర్ధశోత్తర చతుశ్శత(414) కలశపూజ వాహణము, విశేషార్చణ, 10గంటలకు శ్రీ స్వామివారి చతుర్ధశోత్తర చతుశ్శత(414) జయంతోత్సవము లు అత్యంత వైభవంగా జరుపుకోనున్న సంధర్భంగా ప్రతిష్ఠించిన శ్రీ స్వామివారి శిలామూర్తికి శిశేశ క్షీరాభిషేకం, 11గంటలకు శ్రీస్వామివారి చూర్ణికా హోమం, నైవేద్య మంత్ర పుష్ప, మంగళహారి, తీర్థప్రసాద వినియోగములు, రాత్రి 7:30గంట లకు శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వాములవారి కళ్యాణమహోత్సవం, 6వ తేది ఆదివారం ఉదయం 5గంటలకు సుప్రభాతం, వేదస్వస్తి పారాయణము, 8గంటలకు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి విశేశహోమ ములు మండల పూజలు, 11:గంటలకు శాంతి పుష్టి, తుష్టి, హోమములు, జయాది హోమం, పూర్ణాహుతి, మధ్యాహ్నం 12గంటలకు నైవేద్య మహామంత్ర పుష్పమంగళ హారతి, మధ్యాహ్నం 12:30 నిమిషాలకు గర్భాలయ సంప్రోక్షణ, ప్రసాద వినియోగము ఉభయదాతలు చెరుకూరు బాలబ్రహ్మాచారి వీరి ధర్మపత్ని సావిత్రమ్మ, కుమారులు, కుమార్తెలు, మనువళ్లు, మనువరాళ్లు, సాయంత్రం 6:30గంటలకు సహస్ర దీపార్చన పూజ మంత్రపుష్ప మంగళహారతిలు నిర్వహిస్తున్నట్లు దేవాళయ ఫిట్‌పర్సన్ శంకర్‌బాలాజి, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారిలు పేర్కొన్నారు.

కుల ద్రోహులు వైసీపీ నేతలు

కాపులను వంచించేందుకే వైసీపీ కాపు నేతలు భేటీ- పదవుల కోసం కాపు జాతికి ద్రోహం చేస్తున్న వైసిపి నేతలు

పదవుల కోసమే చంద్రబాబు, పవన్‌లపై కారుకూతలు: టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పదవులను కాపాడుకోవడం కోసం కాపు జాతికి ద్రోహం చేస్తున్న వైసీపీలోని కాపు మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఇతర నేతలు కాపు కులాన్ని జగన్‌కు తాకట్టు పెట్టారని అందుకే చంద్రబాబు పవన్ లపై కారుకూతలు కూస్తున్నారని అన్నారు. కాపు నేతల భేటీ అంటూ జగన్ ఫ్లెక్సీలు పెట్టి భజన చేస్తు తాబేదారులుగా మారారు. కాపులను మరోసారి వంచించేందుకే భేటీ నిర్వహించిందని టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బి హరి ప్రసాద్ దుయ్య బట్టారు. ఆయన మంగళవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కాపు బలిజ ఒంటరి తెలగలను బీసీలో చేర్చేందుకు చంద్రబాబు ముఖ్యమంత్రిగా తీర్మానం చేసి కేంద్ర అనుమతి కోసం పంపారన్నారు. జగన్ పాలనలోకి రాగానే ఆ తీర్మానాన్ని రద్దుచేసి ఐదు శాతం రిజర్వేషన్లు గలిలో కలిపారని ఆరోపించారు. కాపు బలిజలకు ఆర్థికంగా ఆసరా కల్పించేందుకు చంద్రబాబు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే దాన్ని కూడా కాపుల ద్రోహి జగన్ కాదా అని ప్రశ్నించారు. ఆనాడు వంగవీటి రంగా చంద్రబాబు ఉన్నారని చెప్పడం వారి మూర్ఖత్వానికి నిదర్శనం అన్నారు. వైయస్ వివేక హత్య వెనుక చంద్రబాబు ఉన్నాడని చెప్పి వాస్తవాలు తెలియగానే వైసీపీ నేతలు తోక ముడుచిన సంగతి కాపు నేతలు తెలుసుకోవాలన్నారు.కాపుల కోసం ఇన్ని చేసిన చంద్రబాబును తిట్టి జగన్ కు భజన చేస్తున్న మంత్రులు వెంటనే రాజీనామా చేయాలని కోరారు. టిడిపి జనసేన కలుస్తాయి అన్న విషయాన్ని వైసిపి నేతలు భరించలేక బెంబేలెత్తుతున్నారని అందుకు జగన్ చెంచాలుగా మారిన వైసిపి కాపు నేతలు చంద్రబాబు పవన్ పై అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలోని కాపులకు చంద్రబాబు కు పవన్ కు వైసిపి కాపు నేతలు క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడప మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గంధం మోహన్, చెన్నూరు గంధం ప్రసాద్, సత్య సాయి బాబా, మిరియాల నరసింహులు, మిరియాల ఈశ్వర్, దండు రవి, మురికి నాటి శ్రీధర్ రవి పాల్గొన్నారు.

పోలీసులు నోటీసులు ఇవ్వడం సరికాదు

విశాలాంధ్ర- బద్వేల్ : నియోజక వర్గంలోని బి. కోడూరు మండలం మరాటి పల్లె గ్రామా నికి చెందిన అనూష ఇటీవల హత్యకు గురి కావడంతో వారి కుటుంబాన్ని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐ డబ్ల్యు) రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి పరామర్శించగా అది పెద్ద తప్పు అయినట్లు ఒంటిమిట్ట పోలీసు వాళ్లు నోటీసులు ఇచ్చి మీ దగ్గర ఏం సమాచారం ఉందో చెప్పాలని ఒత్తిడి తేవడం సరికాదని వారి తీరు నిరసనగా మంగళవారం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ప్రజా సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య బద్వేల్ ఏరియా కార్యదర్శి విజయమ్మ, పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నియోజకవర్గ అధ్యక్షులు పిచ్చయ్య, సిపిఐ ఏరియా కార్యదర్శి జకరయ్య, దళిత కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు పడిగే వెంకటరమణ, ఏఐఎస్ఎఫ్ ఏరియా కార్యదర్శి అశోక్, చేతి వృత్తిదారుల సమాఖ్య ఏరియా కార్యదర్శి సంజీవ రాయుడు, గిరిజన సమాఖ్య ఏరియా కార్యదర్శి నాగ సుబ్బయ్య, రైతు సంఘం నాయకులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఏదైనా సంఘటన జరిగినప్పుడు అది న్యాయమా!అన్యాయమా అని పరిశీలించడా నికి ప్రజాస్వామ్యంలో ఉన్న రాజకీయ పార్టీలు ప్రజా సంఘాల బాధ్యతని ఆ మేరకు అనూష ఘటనపై వివరాలు తెలుసుకోవడానికి, కుటుంబానికి మనోధైర్యం నింపడానికి వెళ్లిన మహిళా సమైక్య నాయకురాలికి ఒంటిమిట్ట పోలీసులు నోటీసు ఇచ్చి నీ దగ్గర ఆధారాలు ఉన్నాయని కోర్టుకు రావాలని ఎదురుదాడి చేయడం చూస్తుంటే ఈ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని ఇంతటి నిరంకుశ చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సినటువంటి అవసరం ఉందన్నారు. సమస్యలపై ప్రశ్నిస్తే వారి గొంతుకలను అణచివేయడం సరికాదని తక్షణమే ఒంటిమిట్ట పోలీసులు ఇచ్చిన నోటీసును ఉపసంహరించుకోవాలని లేకుంటే జిల్లావ్యాప్తంగా ఉద్యమం చేపడుతామని వారు హెచ్చరించారు.

ఘనంగా డివైఎఫ్ఐ 42వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-బద్వేల్ : భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ 42వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళవారం ఉదయం డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యం లో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న భగత్ సింగ్ విగ్రహం దగ్గర డివైఎఫ్ఐ జెండాను ఎగరవేయడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాజీ జిల్లా నాయకులు కే శ్రీనివాసులు మాట్లాడుతూ... భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ అల్లూరి సీతారామరాజు చంద్రశేఖర్ ఆజాద్ సుభాష్ చంద్రబోస్ తదితర స్వతంత్ర సమరయోధుల స్ఫూర్తితో వారి ఆశయ సాధన కోసం 1980వ సంవత్సరం పంజాబ్ రాష్ట్రంలోని లుథియానా నగరంలో డివైఎఫ్ఐ పురుడుపోసుకున్నదని అందరికీ విద్య అందరికీ ఉపాధి కోసం డివైఎఫ్ఐ నిరుద్యోగ యువతీ యువకుల సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమిస్తుందన్నారు. కడప జిల్లాలో తక్షణమే ఉక్కు పరిశ్రమ సెయిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని లేని పక్షంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ నాయకులు నాగేం ద్రబాబు, డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ నాయకులు ఎస్కే మహబూబ్ షరీఫ్, హరిబాబు, అశోక్, వెంకటసుబ్బయ్య, సుమంత్ కుమార్, మనోజ్, రెడ్డయ్య ,లక్ష్మణ్, విజయ్ , చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమలో త్వరలో బలిజ గర్జన

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : రాయలసీమలో త్వరలో బలిజ గర్జన నిర్వహిస్తున్నట్లు ఏపీ కాపు బలిజ ఉపకులాల జేఏసీ తెలిపారు. మంగళవారం స్థానిక వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెఏ సి నాయకులు జెట్టి రామారావు, అమ్మ శ్రీనివాస్ నాయుడు లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ బలిజ, తెలగా, కాపు జాయింట్ యాక్షన్ కమిటీ రాయలసీమ పర్యటనలో భాగంగా వారు మాట్లాడుతూ అత్యధికంగా ఉన్న బలిజ లకు రాజకీయ పార్టీలు శాసనసభ పార్లమెంటు జిల్లా పరిషత్ స్థానిక పంచాయతీ వరకు సీట్లు కేటాయింపులలో అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. శ్రీకృష్ణదేవరాయ జయంతి వర్ధంతిలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని తెలిపారు. కాపు, తెలగా, బలిజలకు కేటాయించిన భూములు స్థలాలు వెంటనే స్వాధీనం చేయాలని కోరారు. కాపు కార్పొరేషన్ బడ్జెట్ నిధులపై ఏ ప్రాంతంలో ఎంత ఖర్చు చేసింది శ్వేత పత్రాలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జై సి నాయకులు చెన్నం శెట్టి మురళీకృష్ణ, కమతం రాము, ఏనుగుల సుబ్బయ్య, జివి. రమణ, వి.చలపతి,. వెంకటసుబ్బయ్య, వైష్ణవి, జీవి ప్రసాద్, బండి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాఖ్యలను సమర్థించుకునేందుకు పవన్ తంటాలు: వైసీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వంపై, మంత్రులపై తాను చేసిన వ్యాఖ్యలను, ప్రదర్శించిన హావభావాలను సమర్థించు కునేందుకు నానా తంటాలు పడుతున్నారని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ అన్నారు. సోమవారం స్థానిక మారుతీనగర్ లోని తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'చెప్పు చూపడం తప్పా' అని ఆయన ప్రశ్నించడం అవివేకమన్నారు. రాజకీయాల్లో విమర్శలు హుం దాగా, నిర్మాణాత్మకంగా ఉండాలన్నారు. అలాకాకుండా వ్యక్తిగత దూషణలకు పాల్పడటం సరికాదన్నారు. ఒక పార్టీకి నాయకుడైన వ్యక్తే చెప్పు చూపిస్తూ దూషించడం ఇదివరకెన్నడూ చూడలే దన్నారు. ఆయనలాగే ఆ పార్టీ కార్యకర్తలు కూడా అల్లర్లు, దొమ్మీలు చేయడంలో ఆరితేరిపోయారన్నారు. ఇందులో భాగంగా నే కోనసీమ అంబేద్కర్ జిల్లా పేరు పెట్టినప్పుడు అల్లర్లకు పాల్పడ్డారని, తాజాగా మంత్రులపై చెప్పులు, రాళ్లు విసిరి దాడికి పాల్పడ్డారన్నారు. వీటిని పవన్ కళ్యాణ్ మాట మాత్రానికైనా ఖండించలేదన్నారు. అలాంటి అల్లరి మూకలు, ఆకతాయిలను అభి నందిస్తూ జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో తీర్మానం చేయడం దారుణమన్నారు. పవన్ ప్రస్తుత రాజకీయా లకు పనికిరారని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన పోరాటాలు చేయాలి తప్పా, ప్రభుత్వాన్ని, మంత్రులను ఆవేశంతో తిట్టినంత మాత్రానా ఒనగూరే ప్రయోజనం లేదన్నారు.ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని, ఇప్పటికైనా ఆయన తన వైఖరిని మార్చుకోవాలని హితవు పలికారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించి ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో జిల్లా 100శాతం ఉత్తీర్ణత సాధిం చేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని స్పందన హాలులో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, కార్యాచరణపై జిల్లా విద్యాశాఖ అధికారి చెప్పలి దేవరాజు, జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డా.ఎ. ప్రభాకర్ రెడ్డిలతో కలిసి.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించి విద్యార్థుల్లో చదువుపై మక్కువ పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. త్వరితగతిన పదవ తరగతి విద్యా ర్థులకు సిలబస్ పూర్తి చేసి.. రివిజన్ కూడా చేపట్టేలా విద్యాశాఖ అధికారులు చొరవ చూపాలన్నారు. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలోనే వైఎస్ఆర్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి చేయాలని విద్యాశాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ. లు, ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ, సమగ్ర శిక్ష, వయోజన విద్య, అనుబంధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

వ్యర్థాలతో మైలవరం దక్షిణ కాలువ

- ఆర్టీపీపీ వద్ద కాలువ వెంబడి పెరిగిన జమ్ము
- నిర్లక్ష్యపు నీడ- పూడికను తొలగిస్తాం : ఏఈ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మైలవరం దక్షిణ కాలువ అపరిశుభ్రంగా మారింది. ముఖ్యంగా ఆర్టీపీపీ సమీపంలోని కాలువ జమ్ము, వ్యర్థాలు, ఫ్లయాష్ బూడిదతో నిండుకుంది. నీరు ముందుకు సాగేందుకు వీలు లేకుండా ఇవి అడ్డంగా మారాయి. అలాగే ఆర్టీపీపీ ఫ్లయాష్ నీరు కూడా ఈ కాలువలో చేరడంతో పాటు పరిశ్రమ ప్రధాన ద్వారం వద్ద గల దుకాణాల నుండి వచ్చే వ్యర్థాలను కూడా ఈ కాలువలోనే పడేస్తుండడంతో ఈ అపరిశుభ్రత నెలకొంది. ఫలితంగా ఇక్కడ దోమలు, క్రిమికీటకాదులతో పాటు విషపురుగులకు సైతం ఆవాసంగా మారింది. కుక్కలు, పందులు, కాలువల్లో పొర్లుతూ కనిపిస్తున్నా యి. ఈ కాలువ ప్రధాన ఉద్దేశ్యం ఆయకట్టు పొలాలకు మైల వరం జలాశయం నుండి సాగునీరు అందించడమే లక్ష్యంగా ఉంది. అయితే ఈ కాలువ తొలి నుండి వ్యర్థాలకు ఆవాసంగా మారడమే తప్ప పంట పొలాలకు సక్రమంగా నీరు అందించిన దాఖలాలు లేవని చెప్పవచ్చు. ఆర్టీపీపీ వద్ద గల దుకాణదారులు కాలువను ఆక్రమించి అపరిశుభ్రం చేస్తున్నప్పటికీ వారిపై అధికారులు ఎలాంటి చర్యలకు ఉపక్రమించకపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. బహిరంగంగానే ఇదంతా జరుగుతున్నా ప్రభుత్వ శాఖల అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడం చర్చనీయాంశంగా మారింది. రైతుల ప్రయోజనాల కోసం ఉద్దేశించిన కాలువను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. కానీ నిర్లక్ష్యపు నీడలు కాలువను కమ్మేసిన ఫలితంగా అది ఇలా మారిందన్న వాదన బలంగా వినిపిస్తోంది.

పూడికను తొలగిస్తాం - ఏఈ: మైలవరం దక్షిణ కాలువలో మిగిలి ఉన్న పూడికతీత పనులను చేపడుతామని ఏఈ కె.బాబు స్పష్టం చేశారు. కాలువ పరిస్థితిపై వివరణ కోరగా ఆయన పై విధంగా స్పందించారు. కాలువ 23.55 కి.మీ. నుండి 27.100కి.మీ. వరకు పూడిక తొలగించాల్సి ఉందని తెలిపారు. ఇక్కడ ఆర్టీపీపీ ఫ్లయాష్ పేరుకుపోయిన నేపథ్యంలో పరిశ్రమ యాజమాన్యం భరించే నిధులతో పనులను చేపట్టాల్సి ఉందన్నారు. ఆ మేరకు ఆర్టీపీపీ రూ.20లక్షలు డిపాజిట్ చేసి ఉన్న కారణంగా 25 కి.మీ. నుండి 27కి.మీ. వరకు రూ.19.55లక్షలకు టెండర్ల ప్రక్రియ పూర్తయిందన్నారు. 23.55 కి.మీ. హద్దు నుండి 25 కి.మీ. హద్దు వరకు చేపట్టాల్సిన పనులకు సంబంధించి రూ.19.90లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఆయన వివరించారు. ఆర్టీపీపీ మరో 20లక్షలు చెల్లిస్తే టెండర్లు పిలిచేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మొత్తంగా ఈ పనుల ద్వారా కాలువ శుభ్రంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఘనంగా గోపాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - చెన్నూరు : చెన్నూరులోని మల్లేశ్వర స్వామి దేవస్థానం నందు గల గోశాలలో మంగళవారం గోపాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పురోహితుల మంత్రోచ్చరణల మధ్య సాగిన ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గోమాతలను పూజిస్తే సకల పాపాలు తొలుగుతాయని భక్తులు నమ్మకం. ప్రతి ఏడాది దీపావళి అనంతరం కార్తీకమాసంలో వచ్చే శుక్లపక్ష అష్టమిని గోపాష్టమి గా భావిస్తారు. శ్రీకృష్ణుని తండ్రి నంద మహారాజు గో సంరక్షణ బాధ్యతలను శ్రీకృష్ణుని అప్పగించిన రోజున గోపాష్టమి గా పిలుచుకుంటారు. కనుక భక్తులు గోపాష్టమి రోజున పూజలు నిర్వహిస్తారు. వచ్చిన భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

తెల్ల పొడలను గుర్తించండి

విశాలాంధ్ర-వల్లూరు : స్పర్శ లేని తెల్లపొడాలను గుర్తించి వైద్యం అందించాలని డిస్టిక్ లెప్రసరీ ఆఫీసర్ ఖాదర్‌భాష అన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్లకు నిర్వహించిన లెప్రసీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కానుపుల గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15 నుండి 31 తేదీ వరకు తెల్ల పొడల నివారణ కొరకు ఆశ వర్కర్లకు క్లాసెస్ నిర్వహించామన్నారు. మండల వ్యాప్తంగా ప్రతి ఇంటికి ఆశ వర్కర్ల వెళ్లి తెల్ల పొడలు ఉన్నవారిని గుర్తించి వాటిలో స్పర్శ లేని పొడలు వారికి వైద్యం అందించాలని ఆశావర్కర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్నలక్ష్మి, డాక్టర్ ఫణీంద్ర, సిహెచ్‌ఓ వేణుగోపాల రావు, హెల్త్ సూపర్‌వైజర్ శివరామరెడ్డి, నిర్మల, మమత, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మండలంలో పశు వైద్యశాలలో పనిచేస్తున్న సిబ్బంది సమయపాలన పాటించకుండా వైద్యం సరిగా చేయకుండా అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య అన్నారు. మంగళవారం ఒంటిమిట్ట పశువైద్యశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం పలు రికార్డులు పరిశీలించారు. మందుల గదిని పరిసర ప్రాంతాలను పరిశీలించారు. చాలా మంది సిబ్బంది సమయపాలన పాటించలేదని వారిష్టానుసారంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పల్లె ప్రాంతాల రైతుల పశువులకు చికిత్స చేయాలంటే వారితో ఆప్యాయంగా గౌరవంగా మాట్లాడి చికిత్సలు నిర్వహించాలన్నారు. ఎమర్జెన్సీ ఇబ్బందులు ఉంటే ఆ ప్రాంతానికి వెళ్లే వారు మూమెంట్ రిజిస్టర్‌లో రాయాలన్నారు. ఆర్‌బికెను తనిఖీ చేయాలని ఎడీలకు ఆయన సూచించారు. రైతుల నుంచి ఏదైనా ఫిర్యాదు వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. వ్యాక్సిన్ పట్ల జాగ్రత్త వహించి సంబంధిత పాడి రైతులకు పశువుల వ్యాధిని బట్టి వ్యాక్సిన్ వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి, స్థానిక ఏడీ ఉమా, పశువైద్యురాలు స్వాతి పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : పోరుమామిళ్ల పట్టణం నందు ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, ప్రైవేట్ డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్. కళ్యాణ చక్రవర్తి, పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా గోవింద రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పొట్టి శ్రీరాములు ఆమర ణ నిరాహార దీక్ష చేసి సాధించారు అన్నారు. ఈ కార్యక్ర మం నందు ఎంపీపీ సి బాష, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో రూట స్థాపనకు కృషి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూట) స్థాపనకు హైదరాబాదు నగరం ఆజంపుర లోని అర్మాన్ రెసిడెన్సీ లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సమన్వయకర్త ముహమ్మద్ ఆయ్యూబ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన సలహాదారులు ముహమ్మద్ మసూదు ద్దిన్ ,రాష్ట్ర కన్వీనర్ సయ్యద్ ఘాజిఉద్దిన్, ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సమన్వయకర్త ముహమ్మద్ ఆయ్యూబ్ మాట్లాడుతూ రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూట) తెలుగు రాష్ట్రాలలో 1990 సంవత్సరం నుండి ఉర్దూ మీడియం పాఠశాలల, కళాశాలల మరియు విశ్వ విద్యాలయాల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నదని, రాష్ట్రంలోని ఉర్దూ ఉపాధ్యాయులు, అధ్యాపకులు రూట సభ్యత్వం పొం దాలని, త్వరలోనే హైదరాబాద్ నగరంలో రూట రాష్ట్ర ఉర్దూ కాన్ఫరెన్స్ ,తెలంగాణ రూట రాష్ట్ర శాఖ ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. గౌరవ అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రధాన సలహాదారులు ముహమ్మద్ మసూదుద్దిన్, రాష్ట్ర కన్వీనర్ సయ్యద్ ఘాజీఉద్దీన్ మాట్లాడుతూ నేటికి ఉర్దూ విద్యార్థులందరికీ పూర్తి స్థాయిలో ఉర్దూ పాఠ్య పుస్తకాలు అందలేదని, వెయ్యికి పైగా ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నా యని ఉర్దూ డీఎస్సీ నిర్వహించాలని ఉర్దూ పాఠశాలలకు పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి, విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు.

అమరజీవి త్యాగం మరువలేనిది

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరిగాయి.తొలుత పొట్టి శ్రీరాములు పటానికి రిజిస్టర్ ప్రొఫెసర్ ఈసీ సురేంద్రనాథ్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.రిజిస్టర్ ప్రొఫెసర్ ఈసీ సురేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది అని కొనియాడారు. తెలుగు వాడి గొప్పతనాన్ని చాటి చెప్పిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని, రాష్ట్రంలో అంటరానితనం నిర్మూలన గావించేందుకు ఆయన సల్పిన కృషి ఎనలేదని కొనియాడారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం ఫలితంగా మనకు ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఆంధ్రప్రదేశ్ గా అవతరించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్టర్ రాజేష్ కుమార్ రెడ్డి, సూపరింటెండెంట్ పవన్ కుమార్ రెడ్డి, ఈవెంట్ కోఆర్డినేటర్, ఎన్ఎస్ఎస్ పీవోలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర - చెన్నూరు : మేజర్ గ్రామ పంచాయతీ అయిన చెన్నూరు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ వెంకటసుబ్బయ్య (కళ్యాణ్) అన్నారు. మంగళవారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా శానిటేషన్ పై దృష్టి సారించామని గ్రామంలో శానిటేషన్ విషయంలో మెరుగుపడ్డామని తెలిపారు. అలాగే సచివాలయం 1, 2 లో 40 లక్షల రూపాయలకు పనులు చేపట్టేందు కు పనులను గుర్తించడం జరిగిందని త్వరలోనే డ్రైనేజీలు, రోడ్లు, కాల్వపనులు చేపడతామని పేర్కొన్నారు. చెన్నూరు జాతీయ రహదారి నుండి ఊర్లోకి వచ్చే మెయిన్ రోడ్డు ను 32 లక్షలు రోడ్లు, 62 లక్షలతో డ్రైనేజీ పనులను చేపట్టేందుకు టెండర్ వేయడం జరిగిందన్నారు .అగ్రిమెంట్ పనులు జరుగుతున్నాయని తొందర్లోనే పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. గ్రామ ప్రజల సహకారం ఉండాలని డ్రైనేజీ రోడ్లు వేసేటప్పుడు ప్రజల సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, వార్డు మెంబర్లు కల్లూరి ఓబుల్ రెడ్డి, కృష్ణయ్య యాదవ్, మహేశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి, గౌస్ పీర్ ,రాంబాబు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఎంపీ అవినాష్‌రెడ్డి కృషి అభినందనీయం

విశాలాంధ్ర-వేముల: విద్యార్థుల సంక్షేమం కోసం కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని కాలుష్య నియంత్రణ మండలి బోర్డు రాష్ట్ర డైరెక్టర్ మరకా శివకృష్ణారెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగాల నియామకాల పట్ల ప్రభుత్వాలు నిర్వహించే పోటీ పరీక్షల ప్రశ్నాపత్రం తెలుగు భాషలో ఉండాలంటూ విద్యార్థి సంఘాలు విన్నవించిన సమస్యల పట్ల అవినాష్ రెడ్డి స్పందించడం గొప్ప విషయం అన్నారు. ఆ మేరకు ఆయన స్పందించడంతో పాటు తెలుగు రాష్ట్రాల విద్యార్థులకు అనుకూలంగా ఉండడం కోసం ఆంగ్లం, హిందీతోపాటు తెలుగు భాషను కూడా ప్రవేశపెట్టాలని ప్రధానికి రాసిన లేఖలో కోరడం శుభ పరిణామన్నారు. ప్రశ్నాపత్రాలు ఆంగ్లము హిందీలో ఉండటం వల్ల తెలుగు రాష్ట్రాల విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను ప్రధాన మంత్రి దృష్టికి తీసుకెళ్లడం హర్షించదగ్గ విషయమన్నారు. విద్యార్థి సంఘాలు విన్నవించిన సమస్యల పట్ల స్పందించిన అవినాష్ రెడ్డిని విద్యార్థి లోకం ప్రశంసల జల్లు కురిపిస్తోందన్నారు. అవినాష్ రెడ్డి లేఖ పట్ల ప్రధానమంత్రి తప్పక స్పందిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

వృక్ష సంపదను కాపాడుకుందాం

విశాలాంధ్ర-పులివెందుల: అరుదైన వృక్ష సంపదను కాపాడుకుందామని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వం ప్రసాద్ పేర్కొన్నారు. ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని లయోలా డిగ్రీ కళాశాల ప్రాంతంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటరు చెన్నకేశవ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి మొక్కలే రేపటి వృక్షాలు అన్న స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. అరుదైన వృక్ష సంపద కోల్పోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందలేకపోయామన్నారు. కమిషనరు నరసింహారెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటి సంరక్షణా బాధ్యత కూడా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఫాదర్ అమల్‌రాజ్, ఎఎస్ఎస్ పీఓ ఎన్ఎస్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గండిక్షేత్రంలో రెండోరోజు వేదపారాయణం

విశాలాంధ్ర-వేంపల్లె: చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో మంగళవారం రెండోరోజు వేదపారాయణం కార్యక్రమం నిర్వహించినట్లు ఈఓ ముకుందరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ కార్తీకమాసం పురస్కరించుకుని స్వామివారికి నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలలో భాగంగా రెండోరోజు వేదపారాయణంతోపాటు యాగశాల ప్రవేశం, ద్వారాతోరణం, త్రికాల ఆరాధన, లఘు పూర్ణాహుతి, గోష్టి, తీర్థ ప్రసాద వినియోగం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు కేసరిస్వామి, రాజాస్వామి, వేద పారాయణదార్ రామమోహన్ శర్మ, అనంత శర్మ పర్యవేక్షణలో జరిగినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి వెల్లడించారు.

వచ్చే ఎన్నికల్లో వైసీపీ అధికారం ఖాయం

రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాబోయే ఎన్నికల్లో తిరిగి వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి జగన్ మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చూడడం ఖాయమని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. మంగళవారం ఒంటిమిట్ట మండలంలోని గొల్లపల్లె గ్రామ పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి శ్రీకారం చుట్టారు. అనంతరం ఆయన గడపగడపకు గొల్లపల్లె, దర్జిపల్లె, దోంతెరపల్లె గ్రామాలలో ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలను వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో భాగంగా 95శాతం అమలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. దేశంలోనే ఎవరూ చేయని విధంగా సంక్షేమ పథకాలు సృష్టించి పేదలకు వారి కుటుంబాలకు నేరుగా ఆర్థికసాయం అందించి బ్రోకర్లకు, దళారుల వ్యవస్థకు చెక్ పెట్టిన ఘనత జగన్‌దేనన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, ఒంటిమిట్ట ఎంపీపీ గడ్డం జనార్ధన్‌రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, మండల వైసీపీ యువ నాయకులు ముమ్మడి శ్రీధర్‌రెడ్డి, గంగపేరూరు సర్పంచ్ కూండ్ల ఓబుల్‌రెడ్డి, వైసీపీ యువ నాయకులు బొడ్డే రమణ, గజ్జల శ్రీనివాసులురెడ్డి, పెన్నపేరూరు ఎంపీటీసీ ముమ్మడి నారాయణరెడ్డి, స్థానిక సర్పంచ్ దున్నూతల లక్ష్మీనారాయణరెడ్డి, వైసీపీ యువ నాయకులు లక్ష్మీరెడ్డి, దర్జిపల్లె సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

స్వచ్ఛ సంకల్పం బాధ్యత మహిళామణులదే

విశాలాంధ్ర-పులివెందుల: జగనన్న స్వచ్ఛ సంకల్పం పూర్తి అమలు బాధ్యత మహిళామణుల దేనని కౌన్సిలరు పురుషోత్తం డేని యల్ పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని యర్రగుడిపల్లిలో మంగళవారం స్వచ్ఛ పులివెందుల కార్యక్రమంలో భాగంగా చేపట్టిన తడిచెత్త పొడిచెత్త వేరుచేసే ప్రక్రియను ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల పట్టణాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి సమృద్ధిగా నిధులను మంజూరు చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో నిధులను సద్వినియోగం చేసుకుని పులివెందులను ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్‌లు కలిసి పట్టణాన్ని స్వచ్ఛ పులివెందులగా తీర్చిదిద్దేందుకు వినూత్న ఆలోచనలతో ముందుకు సాగుతున్నారన్నారు. ఇలాంటి స్థితిలో స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో మహిళలు కీలక పాత్ర పోషించాలని కోరారు. కార్యక్రమంలో కో ఆప్షన్ దాసరి చంద్ర మౌళి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రైతుభరోసా కేంద్రానికి శ్రీకారం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలం లోని పంచాయతీ పరిధిలోని గ్రామాలలో ఉన్న సచివాలయం పరిధిలో రైతుభరోసా కేంద్రాలను పూర్తిచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాలలో ఉన్న రైతుభరోసా కేంద్రాలను పూర్తిచేయాలని మండల అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డి ఆదేశాలతో గ్రామాలలో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టి రైతుభరోసా కేంద్రానికి శ్రీకారం చుట్టాలని ఆ పంచాయతీ అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులతో 14 సచివాలయం పరిధిలో ఉన్న రైతుభరోసా కేంద్రాలకు గొడ్లవీడు సర్పంచ్ చెన్న కృష్ణారెడ్డి భూమిపూజ కార్యక్రమం చేపట్టారు. సోమిరెడ్డిపల్లె సచివాలయం-2 పరిధిలో కూడ శ్రీకారం చుట్టారు. తోట్లపల్లె, మల్లెపల్లె వివిధ పంచాయతీల లో సచివాలయంపరిధిలో స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయం అసిస్టెంట్ ఇంజనీర్లు, సిబ్బంది కలిసి ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్‌శాఖ ఏఈ ప్రతాప్‌రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగదీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ వ్యవస్థాపకులు చిత్తాతోమస్ రెడ్డి, డాక్టర్ గీత దంప తుల ఆధ్వర్యంలో వారి ప్రతినిధులు ఎల్.ప్రసాద్రెడ్డి, జి. శ్రీకాంత్ రెడ్డి గారలు కాశీనాయన మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలైన పాత ఉప్పులూరు, కొత్త ఉప్పులూరు, నరసాపురం, కొండపేట, చెన్నవరం బాలరాజు పల్లె, సావిశెట్టి పల్లె, ఇటుకుల పాడులో చదువుతున్న బాల బాలికలు 600 మందికి 1800 నోటు పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. వీరు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల లో చదువు తున్న పేద విద్యార్థిని విద్యార్థులకు కొంత చేయూతనివ్వాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యు లు, విద్యార్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కరెంట్‌షాక్‌తో బర్రె మృతి

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : రంగసముద్రం గ్రామ పంచాయతీ పరిధిలోని రాఘవేంద్రనగర్‌కు చెం దిన దండూరి మహా లక్షుమ్మ అను మహి ళకు చెందిన బర్రె కరెంట్ షాక్‌తో మృతి చెందింది. రెడ్డికొట్టాలకు సమీపం లోని జగనన్న కాలనీ దగ్గరలో ఈ ఘటన చోటుచేసు కుంది. తన కుటుంబానికి ఈ బర్రెనే ఆధారమని,ప్రతి రోజూ ఆ బర్రె ఇచ్చిన పాలను అమ్ముకుంటూ తన కుటుంబాన్ని పోషిస్తున్నానని, లక్ష రూపాయల విలువైన బర్రె మృతి చెందడంతో తన కుటుంబం రోడ్డు పాలైందని బాధిత మహిళ వాపోయిం ది. విద్యుత్ శాఖ అధికారులు, నాయకులు స్పందించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని బాధిత మహిళ కోరుతున్నారు.

తెలుగు ప్రజల ధిక్కార స్వప్నం అమరజీవి

గాంధీ మెచ్చిన పొట్టిశ్రీరాములు- రాష్ట్ర విభజన బాధాకరం: జడ్పీటీసీ బాలయ్య

విశాలాంధ్ర-యర్రగుంట్ల : తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ప్రాణ త్యాగం చేసి ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించిన మహా పురుషుడు పొట్టిశ్రీరాములు అని జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య కొనియాడారు. మంగళవారం రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలయ్య తన కార్యాలయంలో అమరజీవి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనం తరం ఆయన ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు నేపథ్యాన్ని గుర్తుకు తెచ్చారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి భాషా ప్రయుక్త రాష్ట్రంగా తెలుగువారి కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతూ ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు అని శ్లాఘించారు. అంతకు మునుపే స్వాతంత్ర్య పోరాట ఉద్య మంలో సైతం ఆయన కీలకపాత్ర పోషించారన్నారు. కులవర్గ రహిత సమాజం కోసం సచ్ఛీలతతో పోరాడారన్నారు. ఆ నేపథ్యంలోనే మహాత్మా గాంధీ సైతం ఈయనను ప్రశంసిస్తూ పొట్టిశ్రీరాములు లాంటి వారు పది మంది ఉంటే ఏడాది లోనే స్వరాజ్యం సాధించ గలమని చెప్పిన విషయాన్ని బాలయ్య గుర్తు కు తెచ్చారు. అయితే దురదృష్టవశాత్తు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండు ముక్కలుగా విడిపోవడం రాజకీయ చదరంగంలో భాగమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిప్పలూరు సహకార పరపతి సంఘం అధ్యక్షులు పుల్లారెడ్డి, ఏపీడబ్ల్యు కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ భర్త పోట్లదుర్తి సుధాకర్‌రెడ్డి, షేక్ సత్తార్, పెద్దనపాడు బోరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర



అన్నమయ్య జిల్లా

అమరజీవి పోరాటం రాష్ట్రానికి స్ఫూర్తిదాయకం: ఎంపీ, ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రైల్వేకోడూరు : ఆంధ్రప్రదేశ్ తెలుగు ప్రజల ఆత్మ గౌరవం కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణత్యాగం అలుపెరుగని పోరాటం స్ఫూర్తిదాయకం గర్వకారణమని రాజంపేట పార్లమెంట్ సభ్యులు లోక్ సభ ఫ్లోర్ లీడర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, కోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు కొనియాడారు. మంగళవారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శ్రీ భుజంగేశ్వర ఆలయం సమీపంలోని పొట్టి శ్రీరాములు కాలుష్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ముప్పాల హేమనవర్మ, వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, జెడ్పిటిసి రత్నమ్మ, ఉపసర్పంచ్ శివసాయి, వైసిపి రాష్ట్ర ప్రచార కార్యదర్శి నాగేంద్ర యాదవ్, తొండం నాగేంద్ర, ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ జి రమేష్, ప్రధాన కార్యదర్శి చలపాటి హరినాథ్, కోశాధికారి కెవివి సత్యనారాయణ గుప్త, దేవస్థానం అధ్యక్షులు శ్రీరాం సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు కామిశెట్టి బాలాజీ, మాజీ అధ్యక్షులు కామిశెట్టి పార్థసారథి, కంభం నరసింహులు తదితరులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

విధులపట్ల అంకితభావంతో పనిచేయాలి:ఎస్పీ

విశాలాంధ్ర-గాలివీడు : విధులపట్ల అంకితభావంతో పనిచేయాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పోలీస్ సిబ్బందికి సూచించారు.మంగళవారం అడిషనల్ ఎస్పీ రాజ్ కమల్, రాయచోటి డిఎస్పీ శ్రీధర్‌తో కలసి గాలివీడు మండలంలో పర్యటించిన ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ ఆవరణంలో తిరుగుతూ పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని సూచించారు. అనంతరం తాసీల్దార్ దైవాదీనంతో కలసి పోలీస్ శిక్షణా కేంద్ర నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు.అందుకు గాను కుంచిబండ వద్దగల సర్వే నంబర్ 409 లో వున్న 40 ఎకరాల ప్రభుత్వ భూమి అనుకూలంగా వున్నట్లుగా అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి సి.ఐ వరప్రసాద్,పోలీస్ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్బీకేల ద్వారానే రైతులకు నాణ్యమైన ఎరువులు

విశాలాంధ్ర-గుర్రంకొండ: మండలంలోని 15 పంచాయతీలో రైతు భరోసా కేంద్రాల ద్వారానే రైతులకు నాణ్యమైన ఎరువూ అందించుటకు జగనన్న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని మండల ఆర్బీ కె చైర్మన్ జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నడూ ఏ ప్రభుత్వం తీసుకోలేని బృహత్కరమైన పథకాలను రైతుల సంక్షేమం ప్రధాన అంశంగా పెట్టుకొని ప్రతి గ్రామంలో ఆర్‌బికే బిల్డింగ్ నిర్మాణానికి 22 లక్షలు కేటాయించి ప్రతి గ్రామానికి వ్యవసాయ అధికారికి నియమించడం వారి పర్యవేక్షణ కోసం మండల స్థాయిలో చైర్మన్ తో పాటు డైరెక్టర్ లను నియమించడం హర్షదాయకమన్నారు. రాబోయే రోజులలో ప్రైవేటు ఎరువుల దుకాణాలకు దీటుగా ఆర్‌బికే కేంద్రాలు పోటీ పడతాయని ఉన్నాయి. వీటి ద్వారా నకిలీ ఎరువులకు సాప్తి పలుకుటకు మంచి సదవకాశం అని తెలిపారు. రైతు ప్రభుత్వంగా ప్రతి రైతు ఖాతాలలో 1300 జమ చేయడం త్వరలోనే మండల స్థాయిలో కొత్తగా నిర్మించబడ్డ ఆర్బికేలు బిల్డింగ్లను శాసనసభ్యుల చింతల రామచంద్రారెడ్డి ద్వారా ప్రారంభించనున్నారు. అలాగే నకిలీ ఎరువులపై ఇప్పటికే తనిఖీలు ముమ్మరం చేశామని ఎక్కడైనా అలాంటివి రైతుల దృష్టికి తెచ్చితే తమకు తెలపాలని కోరారు. రైతు ప్రభుత్వంగా రాబోయే ఎన్నికలలో ప్రజలలోకి వెళ్తామని తెలిపారు.

ఆశా వర్కర్ల జిల్లా మహాసభ జయప్రదం చేయండి:సీఐటీయు

విశాలాంధ్ర-గాలివీడు : ఈనెల 6 వ తేది మదనపల్లి లో జరుగుతున్న ఆశావర్కర్ల జిల్లామహాసభను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎ. రామాంజులు పిలుపునిచ్చారు.మంగళవారం మండలంలోని స్థానిక పీ హెచ్ సి లో జరుగుతున్న ఆశాడే సందర్బంగా ఆయన ఆశలతో మాట్లాడుతూ ఆశావర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయడంలో వివక్ష చూపుతున్నారని, పెరుగుతున్న పనిభారం,ధరలకనుగుణంగా 26 వేలు ఇవ్వాలని తెలిపారు.ప్రశూతి సెలవులు ఇవ్వాలన్న ధ్యాస లేకపోవడం దారుణమని విమర్శించారు.వెయ్యి జనాభాకు ఆశాను నియమించి పెండింగ్ లో ఉన్న ఆశావర్కర్ల పోస్టులను భర్తీ చేయాలన్నారు. హెల్త్ అలవెన్స్,యూనిఫామ్ ,రవాణా ఛార్జీలు ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్ భెనిఫిట్ సౌకర్యం 3 లక్షలు కల్పించాలని కోరారు. ఆశాజాబ్ చార్ట్ లో లేని పనులను చెప్పరాదన్నారు. మాస్కులు, గ్లౌజులు ఇవ్వడంతో పాటు కాజువల్ లీవులు,పండుగ సెలవులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం మండల గౌరవ అధ్యక్షురాలు రామసుబ్బమ్మ, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పుష్ప,సుప్రజ, వెంకటరమణమ్మ,ఇంద్రాణి, తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధి అత్యంత ప్రమాదకరం

- ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ డా.డేనియల్ ఫ్రాంక్లిన్

విశాలాంధ్ర - మదనపల్లె : మదనపల్లి జిల్లా ఆసుపత్రి నందు గల టిబి విభాగాన్ని ప్రపంచ ఆరోగ్యసంస్థ కన్సల్టెంట్ డా.డేనియల్ ఫ్రాంక్లిన్ ఆకస్మిక తనిఖీ చేశారు.మంగళవారం ఈ సందర్భంగా డా.డేనియల్ ఫ్రాంక్లిన్ పాత్రికేయులతో మాట్లాడుతూ 2025 సంవత్సరంలోపు టిబిని అరికట్టాలనే ప్రధాన ఉద్దేశముతో ప్రభుత్వం దృఢసంకల్పతో ముందుకెళుందని,ప్రతి ఒక్క ఆరోగ్య కార్యకర్త,ఆశా కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో అనునిత్యం ప్రజలకు టిబి వ్యాధి మీద అవగాహన కల్పిస్తూ,లక్షణాలు కలవారిని ఎప్పటికప్పుడు త్వరిగతన గుర్తించాలన్నారు. టిబి నిర్ధారణ అయినచో క్రమం తప్పకుండా 6 నెలలు డాట్స్ పద్ధతిలో మందులు మింగిస్తూ కాంటాక్ట్ లను స్క్రీనింగ్ చేసి టిబి లేనిచో టి.పి.టి మందులను కాంటాక్ట్ సభ్యులకి అందజేస్తే,టిబిని 2025 లోపు అరికట్టవచ్చునని తెలిపారు. టిబి లక్షణాలు కనిపిస్తే వీలైనంత త్వరగా వైద్యులను సంప్రదించి డాట్స్ పద్ధతిలో మందులు మింగి క్షయ నుంచి విముక్తి పొందాలని తెలియచేసారు. మదనపల్లి క్షయ నివారణ రికార్డ్ లను,రిపోర్ట్ లను పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ నాగేంద్ర కుమార్,పి.పి.ఎమ్ శంకర్,మదనపల్లి టిబి యూనిట్ సిబ్బంది దయాలన్,ప్రభాకర్,సుశీల,వనజకుమారి, జ్ఞానతిలగం పాల్గొన్నారు.

సమస్యలను గ్రామ సచివాలయంలోనే పరిష్కరించాలి:ఎంపిడివో

విశాలాంధ్ర- రామాపురం:ప్రజల నుంచి వచ్చే సమస్యలను గ్రామ సచివాలయం లోని పరిష్కరించాలని ఎంపీడీవో హైదర్ వల్లి అన్నారు. మండలంలోని గువ్వల చెరువు.గ్రామ సచివాలయాన్ని మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను సచివాలయం ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమయం పాలన పాటించాలని సమస్యలను గ్రామ సచివాలయాల్లోని పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతోనే భవిష్యత్తు

ఉచిత నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన వైస్ ఎంపిపి, సర్పంచ్

విశాలాంధ్ర-గాలివీడు : ప్రస్తుత జీవనవిధానంలో ఉన్నత విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధిని,సాంకేతిక పరిజ్ఞానాన్ని సాధిస్తేనే మంచి భవిష్యత్తు వుంటుందని వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి,గాలివీడు సర్పంచ్ మిట్టపల్లి లక్ష్మీదేవమ్మలు పేర్కొన్నారు.మంగళవారం మండలకేంద్రంలో టాటా కంపెనీవారి సౌజన్యంతో,సంభవ్ ఫౌండేషన్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఎంపీడీఓ శేఖర్ నాయక్,మైనారిటీ నాయకులు ఎస్కేతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థీ సాంకేతిక పరిజ్ఞానం యొక్క ఆవశ్యకతను గుర్తించి అందుకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకున్నపుడే మహానగరాలైన బెంగుళూరు, హైదరాబాద్, చెన్నై,ముంబై వంటి ప్రాంతాల్లో ఉద్యోగాలను సాధించి ఆర్థికంగా స్థిరపడవచ్చన్నారు. ఇంతటి బృహత్తర సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన టాటా సంస్థ వారి సేవలను కొనియాడారు. అనంతరం టాటా కంపెనీ సీఎస్ ఆర్ హెడ్ రమణ గౌడ్, ప్లాంట్ హెడ్ అహమ్మద్ లు మాట్లాడుతూ తర్ఫీదు పొందే 30 మంది విద్యార్థులను ఉదయం,సాయంకాలం రెండు బ్యాచ్ లుగా చేసి యాభై రోజులు పాటు శిక్షణ అనంతరం ప్రభుత్వంచే సర్టిఫికెట్ ను మంజూరు చేయడంతో పాటు వారికి ఉద్యోగావకాశాలను కూడా కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెలిగళ్ళు సర్పంచ్ జాకీర్ హుస్సేన్, సాంబ ఫౌండేషన్ సభ్యులు జయ కుమార్, అష్రఫ్, కృష్ణమూర్తి, రామకృష్ణ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

విశాలాంధ్ర-పీలేరు: నేడుగడప,గడపకు మనప్రభుత్వకార్యక్రమంలో పీలేరు శాసనసభ్యులుచింతల రామచంద్రారెడ్డిపాల్గొంటారని పీలేరు సర్పంచ్,యంగ్ స్టార్,హబీబ్ బాషా,మండల వైసీపీ కన్వీనర్ దండు జగన్మోహనరెడ్డి తెలిపారు. ఈకార్యక్రమ%శీ%పీలేరుగ్రామ పంచాయతీ సచివాలయం-5 రాజీవ్ నగర్ కాలనీనందుజరుగుతుందని మండలంలోని మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామవాలంటీర్లు,వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, మండల మరియు గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు,అధిక సంఖ్యాలో పాల్గొన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

రాయచోటి పట్టణాభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయాలి:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు ఒక కార్యాచరణ రూపొందించుకొని.. ప్రణాళిక ప్రకారం త్వరితగతిన పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు రాయచోటి పట్టణంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కేంద్రం సుందరీకరణలో భాగంగా రాయచోటి పట్టణంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడంతోపాటు, కొన్ని ప్రాజెక్టులకు సంపూర్ణ ప్రతిపాదనలు రూపొందించడం జరుగుతోందన్నారు. అవసరమైన భూసేకరణ ప్రక్రియను వెంటనే మొదలు పెట్టాలన్నారు. ఇందులో నగరవనం కొరకు 40 ఎకరాలు, ఎంఐజి లేఔట్ కొరకు అదనంగా మరొక 20 ఎకరాలు, టూరిజం హోటల్ కొరకు 5 ఎకరాలు భూ సేకరణను త్వరగా పూర్తి చేయాలని ఆర్డీవో, తాసిల్దారులను ఆదేశించారు. అలాగే నగరవనం కొరకు 40 ఎకరాలు అవసరం కాగా, 23 ఎకరాలు భూసేకరణ జరిగిందని మిగిలింది కూడా త్వరితగతిన సేకరించాలని సూచించారు. అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి ఒక కార్యాచరణను రూపొందించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. తిరుపతి నాయుడు కాలనీలో నిర్మిస్తున్న పార్కు నిర్మాణ పనులు డిజైన్ ప్రకారం వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు తెలిపారు. పట్టణంలో జరుగుతున్న మురుగు కాల్వల పనులు వెంటనే పూర్తి చేయాలని పబ్లిక్ హెల్త్ అధికారులను ఆదేశించారు.మధ్య తరగతి ప్రజలకు ఒక గూడు ఏర్పరిచే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నిర్మిస్తున్న ఎంఐజి లేఅవుట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దిగువ అబ్బవరం దగ్గర నిర్మిస్తున్న ఎం ఐ జి లేఅవుట్ కు సంబంధించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ పైప్ లైన్, రోడ్ల నిర్మాణం, వంటి పనులు వేగవంతం చేసి డిసెంబర్ మాసంలోగా పూర్తి చేయాలన్నారు. మెయిన్ రోడ్డు నుంచి ఎంఐజి లేఅవుట్ వరకు రెండు సీసీ అప్రోచ్ రోడ్లు ఏర్పాటు ప్రక్రియకు త్వరగా చర్యలు తీసుకోవా లన్నారు. ఎంఐజి లేఔట్లకు డిమాండ్ ఏర్పడడంతో మరొక 20 ఎకరాలు అవసరం అవుతుందని గుర్తించడం జరిగిందని, ఈ మేరకు తనకు లేఖ వ్రాయాలని అడా సెక్రెటరీని కలెక్టర్ ఆదేశించారు. చెన్నముక్కపల్లె వద్ద 11 ఎకరాలలో స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటుకు ప్రతిపాదించడం జరిగిందని, ఇందుకు సంబంధించిన స్థలాన్ని స్పోర్ట్స్ అథారిటీకి, అలాగే శిల్పారామం కొరకు ప్రతిపాదించిన స్థలాన్ని పర్యాటక శాఖకు స్వాధీనం చేసేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని తాసిల్దార్ కు సూచించారు. అక్కడి చెరువు దగ్గర వాకింగ్ ట్రాక్, గ్రీనరీ, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ శాఖను ఆదేశించారు. అదేవిధంగా పట్టణంలోని సాయిబాబా గుడి దగ్గర పార్కు నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు. కేంద్రీయ విద్యాలయ పాఠశాల కొరకు ఎంపిక చేసిన స్థలంలో చదును చేయు కార్యక్రమాలను వేగవంతం చేయాలన్నారు. అన్నమయ్య నూతన జిల్లా అభివృద్ధికి రెవెన్యూ, అడా, మున్సిపల్ అధికారులు, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు, సమన్వయంతో పనిచేసి గడువు లోపల పనులన్నీ పూర్తి చేసి రాయచోటి పట్టణ కేంద్రాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రంగస్వామి, అడా సెక్రెటరీ శ్రీలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రాంబాబు, తసీల్దారు రవిశంకర్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ డిఈ సతీష్, మున్సిపల్ ఏఈ వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం: ఎంపీ, ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం అని రాజంపేట పార్లమెంట్ సభ్యులు లోక్ సభ ఫ్లోర్ లీడర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం వైసిపి ప్రధాన కార్యాలయంలో బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా సమయంలో, వివిధ ప్రమాదాలలో ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి ఆర్థికంగా మానసికంగా చితికిపోయిన కుటుంబాలకు 24 లక్షల 28 వేల రూపాయలు విలువచేసే బాధితులకు చెక్కులను అందజేశామన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలు కోడూరు, చిట్వేల్, ఓబులవారిపల్లి, పుల్లంపేట, పెనగలూరు మండలాలకు చెందిన 17 కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబరు ముప్పాల హెమనవర్మ, వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, జడ్పిటిసి రత్నమ్మ, వైసిపి సీనియర్ నాయకులు శివరామరాజు, కోడూరు ఉపసర్పంచి తోట శివసాయి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి నాగేంద్ర యాదవ్,చిట్వేల్ మండల కన్వీనర్ శ్రీనివాసులు రెడ్డి, ఆదర్శ రైతు ముద్దలూరు సుబ్బరామరాజు, విపిఆర్ కండ్రిక సహకార సొసైటీ చైర్మన్ కొండూరు సుదర్శన్ రాజు, సర్పంచులు హరికృష్ణ రెడ్డి, విష్ణుతేజరెడ్డి, శ్రీరామ్ వినోద్, సుబ్రహ్మణ్యంరాజు, గోపి, రమేష్ వర్మ, మరియు వైసిపి నాయకులు తొండం రాజేంద్ర, రాజగోపాల్, చంద్రశేఖర్, జనార్దన్ రాజు, కంపరాజు నాగేంద్ర రాజు, చైతన్యరాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారికి భూమి కోల్పోయిన వారికి న్యాయం చేస్తాం:జెసి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : వేంపల్లి రాయచోటి జాతీయ రహదారికి రోడ్డుకు ఇరువైపులా భూమి కోల్పోయిన వారికి ప్రభుత్వం న్యాయం చేస్తుందని జాయింట్ కలెక్టర్ తమీం అన్సరియా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో జాతీయ రహదారులకు రోడ్డు కోల్పోయిన లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 2018, 2020 భూములు రిజిస్ట్రేషన్ ప్రకారం స్వేర్ యాడ్ కు 4917 రూపాయల నష్ట పరిహారం ప్రభుత్వం అందిస్తుందన్నారు. భూమి కోల్పోయిన వారికి ప్రభుత్వం నిబంధన ప్రకారం భూమి విలువను బట్టి ఆ భూమి రైతుకు నష్టపరిహారం అందిస్తామన్నారు. రైతులు లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని అందరికీ న్యాయం జరిగేటట్లు చూస్తామన్నారు. దీంతో కొంతమంది లబ్ధిదారులు రోడ్డు ఇరుపక్కల ఒక ప్రక్క ఎక్కువ మరో ప్రక్క తక్కువ స్థలాలు పోతున్నాయని ఎక్కువ పోయే వారికి పూర్తిస్థాయిలో ఇల్లు కోల్పోతున్నామని మాకు న్యాయం చేయాలని జెసికి విన్నవించుకున్నారు. ఈ విషయంపై స్పందించిన జాయింట్ కలెక్టర్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తగు న్యాయం చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, తాసిల్దార్ నాగ ప్రసన్న లక్ష్మి, సీసీ కార్తీక ప్రభ, ఆర్ఐ సమ్మత్ ఖాన్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సహ చట్టం బోర్డులో
సమాచారాన్ని నింపిన ఎంవిఐ కార్యాలయం

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర-పీలేరు: ఎట్టకేలకు పీలేరు ఎంవిఐ కార్యాలయ "సమాచార హక్కు చట్టం 2005" బోర్డులో సమాచారమిచ్చే అధికారులు పేర్లు, చిరునామా వివరాలను నింపింది. "పీలేరు ఎంవిఐ కార్యాలయంలో స.హ చట్టానికి తూట్లు" అనే శీర్షిక విశాలాంధ్ర ప్రచురించింది.దీంతో స్పందించిన పీలేరు ఎంవిఐ స.హ చట్టం బోర్డులో అసంపూర్తిగా ఉన్న వివరాలను పొందుపరిచారు. ఇది ఇలా ఉండగా అధికారుల పేర్లతో సరిపెట్టుకొని ఫోన్ నెంబర్లను కనబరచక పోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. సంబంధిత సమాచారం ఇచ్చే అధికారుల ఫోన్ నెంబర్లను సైతం సహచట్టం బోర్డులో కనబరచాల్సిన అవసరం ఉంది.

కిషోర్‌కుమార్‌ను చుట్టుముట్టిన అభిమానులు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణంలోని తిరుపతి రోడ్డులోని కోటపల్లి నందుటీస్టాల్‌లో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి టీ స్టాల్ లో సందర్శించారు. దీంతో నల్లారి అభిమానులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనతో మాటా మంతి కలిపారు. నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పేరుపేరునా పలకరించారు రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే ఏ ఒక్కరికి కష్టం వచ్చిన పార్టీలకు అతీతంగా తాను ముందు ఉంటానని కిషోర్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన
సాయి వికాస్ విద్యార్థులు

విశాలాంధ్ర-చిట్వేలి : మండలంలో జరిగిన క్రీడా పోటీల ఎంపికలో మండలంలో గెలిచి నియోజక వర్గం స్థాయిలో గెలిచి జిల్లా స్థాయికి అండర్ 17క్రింద ఏస్ రాకేష్ రాజ్ (అండర్ 17 వాలీబాల్) జి.వెంకటేష్ (అం డర్ 17, కబడ్డీ) శివ కేశవ (అండర్ 17, హై జంప్ రిషి వర్ధన్ (షటిల్ అండర్ 17) అండర్ 14లెవెల్లో పి. తేజ (అండర్ 14 , కబడ్డీ) హేమవర్ధన్ (అండర్ 14, వాలీబాల్) ఎం.ప్రవీణ్(అండర్ 14, షటిల్)జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల కరెస్పాండెంట్ రెడ్డయ్య నాయుడు వ్యాయామ ఉపాధ్యాయులు నరేంద్ర పాఠశాల లోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

చెరువులో ప్రభుత్వ పాఠశాల

- ప్రమాదం అంచున విద్యార్థుల ప్రాణాలు

విశాలాంధ్ర - రామసముద్రం : మండలంలోని మూగవాడి పంచాయతీ గొల్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను చెరువులో నిర్మించేశారు.గడచిన రెండు సంవత్సరాల నుండి కురుస్తున్న వర్షాలకు మండలంలోని అన్ని చెరువులు,కుంటలు నిండి జలకళను సంతరించుకున్నాయి. ఈ ఏడాది గొల్లపల్లి చెరువు ఇప్పటికే నిండి రెండు పర్యాయాలు మొరవ వెళ్ళింది.దీంతో చెరువు జలకళను సంతరించుకుంది.ప్రభుత్వ పాఠశాల చెరువు అనుకొని నిర్మించడంతో విద్యార్థుల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని పలువురు ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ప్రస్తుతం పాఠశాలలో 40 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.ఇక్కడ పనిచేసే ఉపాధ్యాయులు బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహించే పరిస్థితి ఏర్పడుతోంది.పాఠశాల ముందు మినహా రెండు వైపులా నీరు తొణుకుతోంది ప్రమాదవశాత్తు ఏ చిన్న పొరపాటు జరిగినా ఓ తల్లి గర్భశోకంలో మిగిలి పోవాల్సిందే.అదే గ్రామంలో ఉన్న ఉర్దూ పాఠశాల మూతబడి నిరుపయోగంగా మారింది.అధికారుల అలసత్యం వెరసి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడే పరిస్థితి ఏర్పడుతోంది.ఇప్పటికైనా అన్నమయ్య జిల్లా పాలనాధికారి పి.ఎస్ గిరీషా ఈ విషయంపై స్పందించి తగుచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా కర్నపు విశ్వనాథ్ రెడ్డి

విశాలాంధ్ర-రామాపురం : లక్కిరెడ్డిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా కర్ణపు విశ్వనాథరెడ్డి 5 వ తేదీ శనివారం రామాపురం మండల కేంద్రంలోని వైసిపి పార్టీ క్యాంపు కార్యాల యంలో ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు వైసీపీ మండల కన్వీనర్ గడిగోడ జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లిమార్కెట్ కమిటీ చైర్మన్గా కర్ణపు విశ్వనాథరెడ్డి ఆయన తో పాటు వైస్ చైర్మన్ షేక్ షాజహాన్ 14 మంది కమిటీ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాసన వెంకటరమణ నల్లగుట్టపల్లె సర్పంచ్ అయోధ్య పురం నాగభూషణ్ రెడ్డి వైసిపి రాష్ట్ర యువజన విభాగ జనరల్ సెక్రెటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి కాబోయే లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి మాజీ సర్పంచ్ శివయ్య పాల్గొన్నారు.

మిట్స్ కళాశాలలో ఎన్‌సిసి విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర- కురబలకోట: మిట్స్ కళాశాల నందు ఎన్‌సిసి విభాగము వారు బి.టెక్ మొదటి సంవత్సర విద్యార్థులకు ఎన్.సిసిలో చేరేందుకు సెలెక్షన్స్ నిర్వహించినారు. ఈ ఎంపిక కోసం విద్యార్థులకు పరుగు పందాలు, దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు ఎన్. సి. సి ప్రవేశాలు కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యువరాజ్ తెలిపారు. ఈ ఎంపికలో 100 మంది పాల్గొనగా 40 మందిని ఎంపిక చేసినట్లు ఇందులో 24 మంది విద్యార్థులు మరియు 16 మంది విద్యార్థినిలు ఎంపికచేసినట్లు, ఈ ఎంపికలు చిత్తూరు లోని 35 ఆంధ్ర బెటాలియన్ నుంచి సుబేదార్ గజేందర్ సింగ్ ఆధ్వర్యం లో నిర్వహించి నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో ఏ.యెన్.ఓ డాక్టర్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల కరెస్పాండెట్ డాక్టర్. యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్. యువరాజ్ తదితరులు అభినందనలు తెలియాజేశారు.

అమర జీవికి ఘన నివాళి

విశాలాంధ్ర- రాజంపేట : ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని అమరజీవి పొట్టి శ్రీరాములు కు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. మంగళవారం పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి అనంతరం వారు మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు. రాష్ట్రం కోసం ప్రాణాలను సైతం అర్పించిన త్యాగజీవి అని., ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన రోజున ఆయనను స్మరించుకోవడం ప్రతి ఒక్క తెలుగువారి బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సనిశెట్టి నవీన్ కుమార్, పోలా రమణారెడ్డి, వైస్ చైర్మన్ మర్రి రవి తదితరులు పాల్గొన్నారు.

వర్షంలోనే పేదలకు పింఛన్ పంపిణీ

విశాలాంధ్ర -మదనపల్లి:ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వృద్ధుల పెన్షన్ కార్యక్రమాన్ని 14వ వార్డ్ కౌన్సిలర్ యూత్ సెక్రెటరీ కరీముల్లా వేకువజామునుంచే వర్షంలో వికలాంగులకు వితంతువులకు వృద్ధులకు ప్రభుత్వం నుంచి మంజూరైన నెలవారి పింఛన్ ను వాలంటీర్లచే పంపిణీ కార్యక్రమాన్ని చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్నాల్లో భాగంగా ప్రవేశపెట్టిన వృద్ధాప్య పెన్షన్ అర్హులైన అందరికీ అందే విధంగా వార్డులో చర్యలు చేపడుతున్నామని నిత్యం ప్రజల మధ్య ఉండి సమస్యలను తెలుసుకొని మన ప్రియతమా శాసనసభలో దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తున్నామన్నారు .తమ వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా కోరారు.

ఎంఎంసి చైర్మన్‌గా ముద్దలూరును ఎంపిక

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజక వర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా వైసిపి నాయకులు ఆదర్శ రైతు ముద్దలూరు సుబ్బరామ రాజును రాజంపేట పార్లమెంట్ సభ్యులు లోక్‌సభ ఫ్లోర్ లీడర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ఎంపిక చేసి మంగళవారం వైసీపీ ప్రధాన కార్యాలయంలో అందరి సమక్షంలో నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ముప్పాల హెమనవర్మ, జడ్పిటిసి రత్నమ్మ, వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి నాగేంద్రయాదవ్, చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, సీనియర్ నాయకులు శివరామరాజు, సర్పంచులు హరికృష్ణ రెడ్డి, విష్ణుతేజరెడ్డి, శ్రీరామ్ వినోద్, కొండూరు రమేష్ వర్మ, సుబ్రహ్మణ్యం రాజు, గోపి, విపిఆర్ ఖండ్రిక సహకార సొసైటీ చైర్మన్ కొండూరు సుదర్శన్ రాజు, సిహెచ్ రమేష్ బాబు, తొండం రాజేంద్ర, రాజగోపాల్, చంద్రశేఖర్ జనార్దన్ రాజు, చైతన్యరాజు, కంపరాజు నాగేంద్రరాజు, చమర్తి మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. చైర్మెన్ గా ఎంపిక అయిన సుబ్బరామరాజు ఎంపి, ఎమ్మెల్యేకి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు.

ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి అభ్యర్థులకు మద్దతునివ్వండి

- తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎస్.యం.పర్వీన్ తాజ్

విశాలాంధ్ర - బి.కొత్తకోట : 2023లో జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రులంతా టిడిపి అభ్యర్థులకు మద్దతు నివ్వాలని, అదేవిధంగా పట్టభద్రులంతా ఈ నెల 7వ తేదీలోపు తప్పకుండా ఓటు నమోదు చేయనుకోవాలని తెదేపా రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి యస్.యం. పర్వీన్ తాజ్ పేర్కొన్నారు.మంగళవారం ఆమె కూడా పట్టభద్రుల ఎన్నికల ఓటరు నమోదు బి.కొత్తకోట మండల తహసిల్దార్ కార్యాలయం నందు నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత నిరుద్యోగ సమస్యతో అల్లాడుతున్నారని, కావున పట్టభద్రుల తరపున శాసనమండలిలో నిరుద్యోగుల పక్షాన నిలబడి గళాన్ని వినిపించే వ్యక్తిని పంపడం కోసం పట్టభద్రులందరు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బూర్లపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు.

దళిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-కెవిపల్లి: దళిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలిఅవసరం ఎంతైనాఉంది.ఈనేపథ్యంలోకెవిపల్లి మండలంలో ఉన్న దళితులకుటుంబాలు,భూమి వున్న వ్యవసాయంపై జీవించలేక 50,వేలు పెట్టుబడులు పెట్టిపాలఆవులకుకొనుగోలు చేసుకొని బ్రతుకు జీవుడా అంటు జీవిస్తున్నారు అవి అనుకోని పరిస్థితుల వలన పాడి ఆవులు చనిపోతే వారి పరిస్థితి ఆగ్యమ గొచరంగాఉంటుంది. గతరేండు సంవత్సరాలుగా అనేక పాడి ఆవులు చనిపోతే ఇంత వరకు ఆర్థిక సహయం అందాకా త్రీవ ఇబ్బందుల్లో ఉన్నారు. మండలంలోపశువుల వెద్యాధీకారుల వేంటనే ఆపల్లేలకు తమ సిబ్బంది పోయి పరిక్షీంచీ, పోస్టు మార్టులు చేసి జిల్లా అధికారులకు పంపుతున్నారు. కాని వారి ఆలోచనలు ఫలించలేదు. ఇప్పటికైనా పభ్రుత్వం దళిత కుటుంబాలను ఆదుకోవాలని మండలంలోని దళితులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

పీలేరు నూతన సర్వేయర్‌గా రామాంజులు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు నూతన సర్వేయర్ గా రామాంజులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కలికిరి నుండి పీలేరుకు బదిలీపై వచ్చినట్లు తెలిపారు. పీలేరు మండల పరిధిలోని సర్వేకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో నిబంధనల మేరకు విధులు నిర్వహిస్తానని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.